క్లుప్తంగా

ముదివేడు షాలినికి డాక్టరేట్



కురబలకోట : మండలంలోని ముదివేడుకు చెందిన పి. షాలినికి తిరుపతి పద్మావతి మహిళా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇదివరకే తాను తొలుత కురబలకోట భజన పాటలపై ఎంఫీల్ పూర్తి చేశానన్నారు. అనంతరం జానపద గేయ సాహిత్యం, కురబలకోట మండల జానపద కళలు, సంస్కృతిపై ప్రొఫెసర్ ఎం. విజయలక్ష్మి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించినట్లు తెలిపారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

మదనపల్లె సిటీ : డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించాలని ఆర్టీసీ-1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక డిపో కార్యాలయంలో డ్రైవర్లకు కెఎంపీఎల్, రోడ్డు నిబంధనలు గురించి అవగాహన కల్పించారు. సురక్షితంగా బస్సులు నడపాలన్నారు. మద్యం సేవించకూడదన్నారు. డిపోకు ఆదాయం పెంచాలన్నారు.

బాట గంగమ్మకు పూజలు

మదనపల్లె సిటీ : స్థానిక ముగ్గురాళ్లవంకలో వెలసిన బాట గంగమ్మ పగలు తిరుణాల బుధవారం ఘనంగా జరిగింది. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. భక్తులు గెరిగెలను విశేషంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. అమ్మవారిని పుష్పపల్లకిపై ఊరేగించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు బొగ్గిటి అలివేలమ్మ, బొగ్గిటి క్రిష్ణమూర్తి, మదుబాబు, సురేష్ భక్తులకు అన్నదానం చేశారు.

ఎన్నికల కోడ్‌తో సంబంధం లేకుండా హౌసింగ్ బిల్లులు

పీలేరు : ఎన్నికల కోడ్‌తో సంబంధం లేకుండా హౌసింగ్ లబ్ధిదారులకు బిల్లులు అందుతాయని హౌసింగ్ ఇన్‌చార్జి పీడీ ఎస్.వి. శివయ్య తెలిపారు. బుధవారం హౌసింగ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో గృహనిర్మాణాలకు రూ. 1200 కోట్లు పంపిణీకి సిద్ధంగా ఉందని తెలిపారు. మరో మూడు రోజుల్లో రూ. 1500 కోట్లు రానున్నట్లు చెప్పారు. ఎన్నికల కోడ్ వస్తే బిల్లులు రావనే అపోహ లబ్ధిదారుల్లో ఉందని, అలాంటి సందేహాలకు స్వస్తి పలకాలన్నారు. బిల్లుల విషయమై ఏవైనా సందేహాలు ఉంటే 7093931012, 9989953217 నెంబర్లలో సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం

పీలేరు రూరల్ : మండలంలోని కావలిపల్లె పంచాయతీ హరిజనవాడలో జరుగుతున్న రామాలయం నిర్మాణానికి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి రూ. 50 వేలు విరాళం ఇచ్చినట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు లోకనాథరెడ్డి తెలిపారు. బుధవారం విరాళాన్ని గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన

కలికిరి : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రామక్రిష్ణయ్య ఆధ్వర్యంలో ఎన్నికల మోడల్ ప్రవర్తనా నియమావళిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన తరువాత అధికారులు అవలంభించాల్సిన విధులు, ప్రవర్తనా నియమావళి ప్రధానాంశాలపై ఎంపీడీఓ, ఎంఈఓ కరీముల్లా వివరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ పరుశురాం, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, హౌసింగ్ ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

గుర్రంకొండ : గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐసీడీసీ సూపర్‌వైజర్ రాణి అన్నారు. మండలంలోని రామాపురం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్‌పక్వాడ ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకొనే అవకాశం కల్పించిందన్నారు. ఏఎన్‌ఎమ్ గంగులమ్మ, ఆశావర్కర్ వాణి, అంగన్‌వాడీ టీచర్లు మంజుల, వలిగమ్మ, లక్ష్మీకళ పాల్గొన్నారు.

బస్టాండ్ గేటు వేలం ద్వారా రూ.1.36 లక్షలు

నిమ్మనపల్లి : బస్టాండ్ గేటు వేలం పాట ద్వారా రూ.1.36 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఈవోపీఆర్డి చలపతిరావు తెలిపారు. వాయిదా పడిన బస్టాండ్ గేటు వేలంను బుధవారం స్థానిక సచివాలయంలో , పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. బస్టాండ్ గేటును పెద్ద మాదిగపల్లెకు చెందిన రమణ 1.36 లక్షలకు వేలంలో దక్కించుకున్నట్లు తెలిపారు.

అక్రమ మద్యం విక్రేత అరెస్ట్

మదనపల్లె : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు వన్ టౌన్ వలిబాషు తెలిపారు. దేవళం వీధికి చెందిన షేక్ మస్తాన్ (43) మంగళవారం రాత్రి బుగ్గ కాలువ దోబీ ఘాట్ వద్ద, అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. అతని వద్ద నుంచి రూ.1300 విలువగల 10 క్వార్టర్ బాటిళ్ల ఆంధ్ర మద్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులు స్థానికంగా వైన్ షాపుల్లో మద్యం తీసుకొచ్చి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

ఎన్ని పార్టీలు కలసినా

విజయం వైఎస్సార్‌సీపీదే

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలసి పోటీ చేసినా అంతిమ విజయం వైఎస్సార్‌సీపీదేనని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం పీలేరులో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలచిపోయారని తెలిపారు. ఎన్నికల్లో జగన్‌ను ఎదుర్కొనే సత్తా లేకనే తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకున్నాయన్నారు. మరో జాతీయ పార్టీ కూడా టీడీపీకి అనైతికంగా మద్దతు ఇస్తోందని విమర్శించారు. టీడీపీ గతంలో ఎన్నో హామీలు గుప్పించి ఏ ఒక్కటి చేయలేకపోయిందని గుర్తు చేశారు. వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి ఇచ్చిన హామీలు వంద శాతం అమలు చేయడం తోపాటు మరెన్నో సరికొత్త పథకాలు తీసుకొచ్చారన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రిదేనని తెలిపారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న పథకాలు యదావిధిగా కొనసాగాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ కార్యకర్తలు సమిష్టి కృషితో ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని, జగనన్నకు ఎందుకు ఓటు వేయాలో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే జీ.వి. శ్రీనాథరెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డి, సర్పంచ్ జీనత్‌షఫీ, మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు హబీబ్‌బాషా, హుమయూన్, నాగరాజమ్మ, పెద్దోడు తదితరులు పాల్గొన్నారు.

వేలంలో దినసరి మార్కెట్‌కు రూ.1కోటి 13 లక్షలు

- గత ఏడాదితో పోలిస్తే రూ.17లక్షలు తక్కువ
- కౌన్సిల్ ఆమోదం తర్వాతే తుదినిర్ణయమన్న కమిషనర్



దినసరి మార్కెట్‌కు వేలం నిర్వహిస్తున్న అధికారులు

మదనపల్లె : మున్సిపాలిటీకి చెందిన దినసరి మార్కెట్ గేట్ (ఆశీలు) వసూళ్లకు సంబంధించి కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన వేలంలో రూ.1కోటి13లక్షలకు కాంట్రాక్టర్ దక్కించుకున్నారు. బుధవారం ఉదయం 12 గంటలకు కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ వేలం పాటలకు దినసరి మార్కెట్‌కు పాట పాడేందుకు ఇద్దరు కాంట్రాక్టర్స్ ముందుకు వచ్చారు. దీంతో కమిషనర్ ప్రమీల, ఆర్వో నాగేశ్వరరావు మూడేళ్లుగా దినసరి గేటు వేలం పాటలను పరిగణనలోకి తీసుకుని సర్కారీవారి పాటను రూ.1కోటి 9లక్షల17వేలు నిర్ణయించి, పాటలు నిర్వహించారు. గత ఏడాది దినసరి మార్కెట్ ద్వారా మున్సిపాలిటీకి రూ.1కోటి 30లక్షలు ఆదాయం వచ్చిందని, ఈ ఏడాది కాంట్రాక్టర్స్ వేలంలో పాడిన ధరకు జీఎస్టీ అదనంగా చెల్లించాలని చెప్పారు. అనంతరం జరిగిన వేలంలో కాంట్రాక్టర్‌లు యాస్మీన్, సత్తార్‌లు పోటీపడగా, రూ.1కోటి13లక్షలకు యాస్మీన్ దక్కించుకున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ ప్రమీల స్పందిస్తూ.. గత ఏడాదితో పోలిస్తే ఈఏడాది దినసరి మార్కెట్ వేలం రూ.17లక్షలు తక్కువ కావడంతో కాంట్రాక్టర్ నిర్ణయాన్ని కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ఆమోదానికి ఉంచుతామన్నారు. వారి నిర్ణయం మేరకే కాంట్రాక్టర్‌కు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు మస్తాన్, ఆకుల నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన



వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్లు

పీలేరు : స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం చాగణం లలితమ్మ, భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం, వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించినట్లు నిర్వాహకులు గౌరీశంకర్, సీఈవో సీతారామనాయుడు తెలిపారు. 220 మందికి వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయడం తోపాటు 70 మందికి మందులు ఉచితంగా ఇచ్చినట్లు చెప్పారు. అలాగే 50 మందిని కంటి అద్దాలకు, 44 మందికి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణ, అరవింద్ నేత్రాలయ సిబ్బంది శంకర్, విజయమహేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి



ఎన్నికల ప్రచారం చేస్తున్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

పీలేరు రూరల్ : పీలేరులో జరిగిని అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీ ఆదరించాలని పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి గడిచిన ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ పీలేరులో జరిగిన వంద పడకల ఆస్పత్రి నిర్మాణం, అన్ని మతాలకు వేర్వేరుగా స్మశాన స్థలాలు పార్కులు, ఆర్‌వోబీ నిర్మాణ పనులు, పీలేరుకు బైపాస్ రోడ్డు, 44 ఆర్‌వోప్లాంట్ల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఎంపీగా మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని గెలిపించి జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ కడప గిరిదర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కాలనీ చిన్న, వార్డు మెంబరు కళావతి, మాజీ ఎంపీటీసీ నాగరాజనాయక్, నాయకులు వీరమోహన్, హయత్‌బాషా, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సహ చట్టం సభ్యులు, రెవెన్యూ అధికారులు

వాల్మీకిపురం : సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిదని సమాచార హక్కు చట్టం సంస్థ ప్రతినిధులు శ్రీమన్నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సును ఉద్దేశించి సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సామాన్యులకు సైతం సమాచార హక్కు చట్టం పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు సంస్థ కృషి చేస్తుందన్నారు. సమాచార హక్కు చట్టం హక్కు ద్వారా ప్రజలు ఎటువంటి సమాచారాన్ని కోరినా 30 రోజులలోపు సంబంధిత అధికారులు సమాచారం అందివ్వాల్సి ఉంటుందన్నారు. అంతకు ముందు తహసీల్దార్ ఖాతిజున్ కుబ్రా, డిప్యూటీ తహసీల్దార్ ఫిరోజ్ ఖాన్‌తో కలసి సమాచార హక్కు చట్టం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సంస్థ ప్రతినిధులు రామ్‌కొండా రెడ్డి, వేణుగోపాల్, ప్రభాకర్ గుప్తా, సతీష్ కుమార్ రెడ్డి, మురళి, కుమార్ రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ స్వరూప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

'గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలి'

మదనపల్లె : వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శక్తివంచనలేకుండా పనిచేయాలని జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ రావుల నరసింహారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని సొసైటీకాలనీ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పట్టణ జేసీఎస్ కోఆర్డినేటర్లు మునిశేఖర్, బావాజాన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన.. మేము సిద్ధం. మా పోలింగ్ బూత్ సిద్ధం కార్యక్రమం జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథులుగా సమన్వయకర్త నిసార్‌అహ్మద్, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ రావులనరసింహారెడ్డి మాట్లాడుతూ... బూత్‌స్థాయిలో పార్టీని వీలైనంత తొందరగా యాక్టివేట్ చేయాలని కోరారు. ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో జరిగిన మంచిని, భవిష్యత్తులో జరగబోయే మేలును ప్రజలకు వివరించి, విపక్షాలు చేసే విషప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శివారెడ్డి, డిష్‌రామకృష్ణారెడ్డి, ప్రసాద్‌బాబు, మేస్త్రీశ్రీనివాసులు, ఎస్వీ.రమణ, ఈశ్వర్‌నాయక్, రేణుక, రామిశెట్టిశివయ్య, ముబీనా, నాయకులు ఎల్‌ఐసీ.సుధాకర్, పసుపురవి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయంలో పాలుపంచుకుంటాం

కలకడ : వైఎస్సార్ సీపీ విజయంలో అందరం పాలుపంచుకుంటామని, మీవెంటే మేము నడుస్తామని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి కోన పంచాయతీ బంగారువాండ్లపల్లె గ్రామస్తులు హామీ ఇచ్చారు. బుధవారం పలువురు ముస్లిం సోదరులు ఎమ్మెల్యేని కలిసి వారి మద్దతును తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని పొందామని, ప్రతి కుటుంబం ముఖ్యమంత్రి సేవను గుర్తిస్తుందని గుర్తు చేశారు. గ్రామంలోని ప్రతి వ్యక్తికి జగనన్న పథకాల లబ్ధిని తెలియజేసి ఓట్లు అభ్యర్థించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసే విధంగా ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామ సమస్యలు ఉన్నా తెలియజేయాలని, వేసవిలో మంచినీరు సమస్య రాకుండా చూడాలని తెలియజేశారు. ఎమ్మెల్యేని కలసిన వారిలో శివారెడ్డి, ముస్తఫాఖాన్, నూర్‌బాషా, సయ్యద్‌బాషా, రెడ్డిఖాన్, ఖాదర్‌వల్లి, రెడ్డిబాషా, మహబూబ్‌బాషా తదితరులు ఉన్నారు.

నేడు కార్యకర్తల సమావేశం

కలికిరి : పట్టణ పరిధిలోని రాజువారిపల్లి అజయ్ పంక్షన్ హాల్‌లో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రెడ్డెప్ప తెలిపారు.

16న ఉచిత కంటి వైద్యశిబిరం

పెద్దతిప్పసముద్రం : మండల కేంద్రంలో ఈ నెల 16న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, మండల, గ్రామ ప్రజా ప్రతినిధుల సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీపీ మహమూద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మదనపల్లికి చెందిన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తాపీ మేస్త్రీలకు భారతీ సిమెంట్ చేయూత

కురబలకోట: తాపీ మేస్త్రీలకు చేయూతగా నిలిచే ఏకైక సంస్థ భారతి సిమెంట్ అని ఆ సంస్థ మార్కెటింగ్ మేనేజర్ ఎం. భాలకృష్ణ అన్నారు. బుధవారం కురబలకోటలో తాపీ మేస్త్రీలకు జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నమ్మకానికి నాణ్యతకు మారుపేరుగా భారతి సిమెంట్ నిలుస్తోందన్నారు. జర్మన్ టెక్నాలజీ, రోబోటిక్ క్వాలిటీ కంట్రోల్ ఇంజినీరింగ్ నిపుణుల పర్యవేక్షణలో అత్యుత్తమ ప్రమాణాలతో ఉత్పత్తి అవుతోందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా రూ.లక్ష ప్రమాద బీమా కల్పిస్తోందన్నారు. ఈ సందర్భంగా ప్రమాద బీమా బాండ్లను అందజేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

మదనపల్లె : కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు తాలూకా సీఐ శేఖర్ తెలిపారు. మంగళవారం రాత్రి మండలంలోని చీకలబైలు రాష్ట్ర సరిహద్దు వద్ద ఎస్ఐ మోహన్ నాయక్ తనిఖీలు నిర్వహిస్తుండగా, కడప జిల్లా బద్వేల్ మండలం గోపవరం పంచాయతీ ఎంవి పల్లె, సుమిత్ర నగర్ కు చెందిన మహబూబ్బాషా కుమారుడు షేక్ సాదక్ (41), కర్ణాటక మద్యం అక్రమంగా తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. కర్ణాటకలో కొనుగోలు చేసిన నాలుగు కింగ్ ఫిషర్ బీర్లు అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే సుఖప్రసవం

కలకడ : ప్రభుత్వ ఆసుపత్రిలోనే సుఖప్రసవం జరుగుతుందని, తల్లి బిడ్డ క్షేమం, ఆరోగ్యం కోసం గర్భిణులు ప్రతి నెలా రక్తపరీక్షలు చేసుకోవాలని ఎర్రకోటపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి కిషోర్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ జవహర్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 35మంది గర్భిణులకు రక్తపరీక్షలు నిర్వహించి రక్తం తక్కువగా ఉన్న 13 మందిని పీలేరు ఉన్నత ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని అధికంగా మంచినీరు సేవించాలని, పండ్లు, ఆకుకూరలు అధికంగా తినాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ జయరామయ్య, సూపర్‌వైజర్లు వెంకటేశ్వరరావు, సుబ్బరత్నమ్మ, ఆరోగ్యసిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట

పెద్దమండ్యం : పెద్దమండ్యం పంచాయతీ ఉప్పరపల్లెలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట బుధవారం వైభవంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి విగ్రహ ప్రతిష్ట భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అంతకు ముందు పాపేపల్లె పంచాయతీలోని గొర్లవానికుంటలో జరిగిన శుభకార్యంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శిద్దవరం విశ్వనాధరెడ్డి, గుడిశ క్రిష్టారెడ్డి, ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్, సర్పంచ్‌లు ఎస్ బాషా, పీరాన్‌బీ, ఎంపీటీసీ సభ్యులు బోడిమాని గీత, మంచూరి జయరాం, మాజీ సర్పంచ్ నజీర్ అహ్మద్, పార్టీ జిల్లా ఎస్టీ సెల్ నాయకుడు శ్రీనివాసులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రిలో సర్టిఫికెట్ల పరిశీలన

మదనపల్లె : స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో నియామక ఉత్తర్వులు పొందిన అభ్యర్థుల సర్టిఫికెట్లను మెడికల్ కళాశాల వైద్య బందం పరిశీలించింది. ఇటీవల ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి నూతనంగా ఏర్పాటు కానున్న మెడికల్ కళాశాలలో ఉద్యోగ నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానించారు. ఈ క్రమంలో జిల్లా ఆసుపత్రి కి సంబంధించి వివిధ విభాగాలకు గాను 41 మంది, మెడికల్ కళాశాలకు సంబంధించి వివిధ విభాగాలకు గాను 19 మంది నియామక ఉత్తర్వులు పొందారు. బుధవారం ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు నియామక పత్రాలను మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జమున, డిప్యూటీ సూపరింటెండెంట్ బాబుకు అందజేశారు.

రసాయనిక ఎరువులతో ఆరోగ్యానికి హాని

కలికిరి : పంటలకు అధిక రసాయనిక ఎరువుల వినియోగంతో ఆరోగ్యానికి హాని జరుగుతుందని కేవీకే కో-ఆర్డినేటర్ డా. పాండురంగ అన్నారు. స్థానిక కేవీకే కార్యాలయంలో సేంద్రీయ వ్యవసాయంలో సర్టిఫికేషన్, మార్కెటింగ్ నైపుణ్యాలపై బుధవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలలో అధిక పరుగు మందుల వినియోగంతో పంటల ఉత్పత్తులలో పురుగుమందుల అవశేషాలు ఏర్పడి ఆరోగ్యానికి హానిచేస్తాయన్నారు. ఆర్గానిక్ సర్టిఫికేషన్ రకాలు, ఎలా పొందాలన్న సమాచారాన్ని సేంద్రీయ వ్యవసాయ నిపుణులు రైతులకు వివరించారు. ఆర్గానిక్ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై జిల్లా సేంద్రీయ వ్యవసాయ మెంటర్ పద్మావతి తెలియచేశారు. అనంతరం కేవీకే వర్మి కంపోస్టు యూనిట్, కోళ్ళు, పొట్టేళ్ల పెంపకం, అజల్లా పెంపకం, వరిలో సేంద్రీయ వ్యవసాయం తదితరాలను రైతులకు ప్రయోగాత్మకంగా చూపించారు.

పండ్లతోటల పెంపకానికి ప్రోత్సాహం

ఏపీడీ మధుబాబు



సిబ్బందితో సమీక్షిస్తున్న ఏపీడీ మధుబాబు

బి.కొత్తకోట : రైతులు తమ పొలాల్లో పండ్లతోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని ఉపాధి ఏపీడీ మధుబాబు చెప్పారు. బుధవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్లతోటల పెంపకం వల్ల మంచి ఆదాయం లభిస్తుందని, భవిష్యత్తులో ఆదాయవనరు అవుతుందని చెప్పారు. పశువుల గడ్డి పెంచుకోవడానికి కూడా సహకారం అందిస్తామని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తంబళ్లపల్లె నియోజకవర్గంలో 17.50 లక్షల పనిదినాలు కల్పించాలని లక్ష్యం కాగా 17,75,365 పనిదినాలు కల్పించి రూ.42.60 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. 80 రోజులు పనిదినాలు పూర్తి చేసుకున్న కుటుంబాలకు వంద రోజుల పని దినాలు కల్పిస్తామని చెప్పారు. ఏపీఓ మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పని చేయాలి



ఎన్నికల ప్రచారంలో నాయకులు

వాల్మీకిపురం : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా కష్టపడి పని చేయాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయిక్రిష్టారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని కొత్తఇందిరమ్మ కాలనీ, వాల్మీకిపురం పంచాయతీ ఫత్తేపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. మీ బిడ్డ ద్వారా మీ ఇంట్లో లబ్ధి జరిగితేనే ఓటు వేయండని ధైర్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెబుతున్నారని, ఆయన ఇచ్చిన ధైర్యంతోనే మీ వద్దకు వచ్చి మీరు పొందిన లబ్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నామన్నారు. చంద్రబాబు కూటమి చెప్పే మాటలు మోసపూరితమైనవని, ఏరుదాటి తెప్ప తగలవేసే విధానంతో అధికారం చేపట్టాలని యోచిస్తున్నారన్నారు. కార్యక్రమంలో చింతల శివానంద రెడ్డి, మదనమోహన్ రెడ్డి, రవి, జగదీష్, సత్తిరెడ్డి, శ్యామ్, నవీన్, కిరణ్, ప్రవీణ్, రామచంద్రయ్య, రాజేష్, గంగాధర్‌నాయుడు, రమేష్, సాగుబడి ఆనంద రెడ్డి, శ్రీధర్‌రాయల్, షాహెద్, క్రిష్ణమూర్తి, ఇబ్రహీం, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలి

జిల్లా జేసీఎస్ కో ఆర్డినేటర్ నర్సింహారెడ్డి



ముదివేడులో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

కురబలకోట : ఎన్నికలకు కేడర్, కార్యకర్తలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని జిల్లా జేసీఎస్ కో ఆర్డినేటర్ రావుల నర్సింహారెడ్డి కోరారు. బుధవారం ఆయన మండలంలోని ముదివేడులో మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీపీ బి. దస్తగిరి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రోఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్నాళ్లు పార్టీకి కష్టపడింది ఒక ఎత్తు. ఈ నెలన్నర కష్టపడటం మరో ఎత్తని గుర్తుంచుకోవాలన్నారు. పార్టీ శ్రేణులు ఇక నుంచి పూర్తి స్థాయిలో పని చేయాలన్నారు. ఎంపీగా మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేగా ద్వారకనాథరెడ్డిని గెలిపించుకోవాలన్నారు. మరోసారి జగన్‌ను సీఎం చేసుకోవాలన్నారు. కోళ్ల వాసుదేవరెడ్డి, ఆర్వీ ఈశ్వర్‌రెడ్డి, అంజాద్‌ఖాన్, గోపాల కృష్ణారెడ్డి, మహబూబ్ అలీ, మున్నా, శంషేర్ అలీ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- మత,కులతత్వ పార్టీలకు బుద్ధి చెప్పండి
- సమన్వయకర్త నిసార్‌అహ్మద్



లబ్ధిదారులకు ఇంటిపట్టాలు పంపిణీ చేస్తున్న నిసార్‌అహ్మద్, మనూజారెడ్డి తదితరులు

మదనపల్లె : ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తూ, ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపాలిటీలోని 3,4 వార్డులు.. రామారావు కాలనీ, రామ్‌నగర్ సచివాలయాల పరిధిలో లబ్ధిదారులకు ఇంటిపట్టాలు, ఆరోగ్యశ్రీ కొత్త స్మార్ట్‌కార్డుల పంపిణీ జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నిసార్‌అహ్మద్, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్, వైస్‌చైర్మన్ జింకాచలపతి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిసార్‌అహ్మద్ మాట్లాడుతూ...త్వరలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగనున్న నేపథ్యంలో...ప్రతిపక్ష పార్టీలు మత,కుల ముసుగు వేసుకుని సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని నిలువరించేందుకు కుట్రలు పన్నుతున్నాయన్నారు. దేశంలోనే మరే ముఖ్యమంత్రి చేయలేని విధంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలందరి మెప్పు పొందారన్నారు. కుల,మత,పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి దోహదం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఫ్యాన్‌గుర్తుపై ఓటువేసి, ఎంపీగా మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు భాను, పి.రమీజా, శివారెడ్డి, కరీముల్లా, రహీం తదితరులు పాల్గొన్నారు.

ఆధ్య హాస్పిటల్
కిడ్నీ కేర్ సెంటర్
99123 45770, 95731 98627, 08571 356947
ప్రతి పది మందిలో ఒక్కరు కిడ్నీ ఫెయిల్యూర్ (CKD) లేదా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతుంటారు.
కిడ్నీ ఫెయిల్యూర్‌కు గల కారణాలు
❖షుగర్ (Diabetes) మరియు బీపీ (Hypertension) సమస్యలు
❖ కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యను మొదటి దశలలో గుర్తించడం వలన డయాలసిస్ మరియు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ వంటి పద్ధతులను నివారించవచ్చు.
మదనపల్లిలో మొట్ట మొదటి సారిగా అన్ని రకముల కిడ్నీ సమస్యలకు ఒకేచోట మెరుగైన చికిత్స చేయబడును
అన్ని ప్రైవేటు ఇన్సూరెన్స్‌లకు టి.పి.ఎ. లకు క్యాష్‌లెస్ సదుపాయం కలదు



MBBS, MS FMAS MCH
Regd.No.76377
MBBS, MD, DM, Nephrolgy
MBBS., DNB, IDCCM
Regd.No.79001